# స్వర్ణపుష్పాలు

## బాల గేయ కథామాల

'బాలబంధు'
అలపర్తి వెంకట సుబ్బారావు



# స్వర్ణపుష్పాలు

బాల గేయ కథమాల

'బాలబంధు' అలపర్తి వెంకట సుబ్బారావు

మంచి పుస్తకం

**స్వర్ణపుష్పాలు** - బాల గేయ కథమాల


| | | |
|---|---|---|
| రచయిత | : | 'బాలబంధు' అలపర్తి వెంకట సుబ్బారావు |
| ముద్రణ | : | జులై, 2014 |
| ప్రతుల సంఖ్య | : | 2000 |
| బొమ్మలు | : | ఎం. శ్రీకాంత్ |
| © | : | సర్వహక్కులు రచయితవే |

**వెల : రూ. 35/-**

ISBN No. 978-93-83936-05-2

ప్రచురణ ప్రతులకు :

**మంచి పుస్తకం**

12-13-439, వీధి నెం. 1,

తార్నాక, సికింద్రాబాద్ - 500 017.

ఫోను: 94907 46614

email: info@manchipustakam.in

website: www.manchipustakam.in

ముద్రణ :

చరిత ఇంప్రెషన్స్,

అజామాబాద్, హైదరాబాద్-20.

ఫోన్: 040-2767 8411

# విషయ సూచిక


| | |
|---|---|
| 1. ఏమౌతావు? | 7 |
| 2. చెడు చేసినా... | 8 |
| 3. నిమ్మతొనలు | 9 |
| 4. చిట్టి ప్రశ్న | 10 |
| 5. ఎదురు ప్రశ్న | 11 |
| 6. వరి పిల్లలు | 12 |
| 7. పండు | 13 |
| 8. చలిచుక్కలు | 14 |
| 9. దొంగ కాకి | 15 |
| 10. బడాయి పిందె | 16 |
| 11. వాడిన గిన్నె | 17 |
| 12. తిరణాల | 18 |
| 13. చెరపక పో చెడి పోతావ్! | 19 |
| 14. పొదుపు – విడుపు | 20 |
| 15. దుఃఖాంతం | 21 |
| 16. స్వర్ణ పుష్పాలు | 22 |
| 17. పెరటిలో అరటి | 23 |
| 18. పిల్ల కాకి | 24 |
| 19. మరమరాలు – మనవరాలు | 25 |

| | | |
|---|---|---|
| 20. | ఉయ్యాల స్నేహం | 26 |
| 21. | దండోపాయం | 27 |
| 22. | చింత | 28 |
| 23. | పారిజాతం - పాప | 29 |
| 24. | ఎంత చెట్టుకు అంతగాలి! | 31 |
| 25. | అగ్గిపెట్టె దొంగ | 33 |
| 26. | రాము మారాము | 35 |
| 27. | ఎవరు గొప్ప | 37 |
| 28. | ముద్దు ముచ్చట | 38 |
| 29. | గులాబి కోరిక | 39 |
| 30. | అక్షర సత్యం | 40 |
| 31. | తీరని కోరిక | 41 |
| 32. | ఉంగరం - బొంగరం | 43 |
| 33. | కమ్మని రోగం-తియ్యని మందు | 44 |
| 34. | పిట్ట కథ | 46 |
| 35. | గాలి వాన వస్తే... | 48 |
| 36. | బూచి వాడు | 49 |
| 37. | కట్టు కథ | 52 |
| 38. | కవి కాకి | 54 |
| 39. | అబ్దుల్ హమీద్ | 55 |
| 40. | విన్నారా ఈ కథ? | 57 |
| 41. | చిల్లర అల్లరి | 58 |
| 42. | పిసినారి పిచ్చమ్మ | 59 |
| 43. | బాబు - తల్లి | 61 |

# 1. ఏమౌతావు?



"ఏం పాపా! ఏమౌతావు
ఎంచక్కా పెద్దయ్యాక?
పంతులమ్మ అవుతావా?
పాఠాలు నేర్పుతావా??

"డాక్టరమ్మ అవుతావా?
ప్రాక్టీసు పెడతావా??
యాక్టరువే అవుతావా?
అవార్డులు కొడతావా??"

అని, పాపను ఓ తల్లి
అడగంగా మురిపెంగా,
"అమ్మను అవుతా," అంది
ఆ పాప ముచ్చటగా!!

ఆ పాప హృదయంలో
అమ్మబొమ్మ నిలిచింది!
అందుకనే ఆ పాప
'అమ్మను అవుతా' అంది!!



# 2. చెడు చేసినా...

కోతి మూకల్లాంటి
కుఱ్ఱాళ్ల జట్టు,
దారెంట చూశారు
నేరేడు చెట్టు!

ఎత్తుగుందా చెట్టు
ఎక్కలేకా వాళ్ళు
వేరేమి గతిలేక
విసిరారు రాళ్ళు!

గాయమైనా చెట్టు
కార్చకనే కన్నీళ్ళు
ప్రేమతో ఇచ్చింది
పిల్లలకు పళ్ళు!

"చెడు చేసినా కాని
చెయ్యాలి మేలు!"
అను మాట కాచెట్టె
అగు ఆనవాలు!!



# 3. నిమ్మతొనలు

"చినబాబూ! చేయొచ్చా
చిలిపి పనులు ఇలాగా?
నీళ్ళ పంపులో ఎందుకు
నిమ్మతొనలు వేశావు?"

అని, బాబును అతని తల్లి
అడిగె చల్లచల్లగా!
అంతట చినబాబు ఇలా
అనెను మెల్లమెల్లగా,

"కొద్ది నీరు పోసి, పంపు
కొట్టినచో బిందెలూ,
బొక్కెనలూ నిండ నీళ్ళు
బోలెడన్ని వచ్చుగా!

"నిమ్మతొనలు కొన్నివేసి
నేను పంపు కొట్టగా,
అమ్మా! మరి బోలెడన్ని
నిమ్మతొనలు రావటే?"



# 4. చిట్టి ప్రశ్న



అట్ల తదియ నాడు
ఆవు నుదుటను కూడ
ప్రేమ మీరగ పెట్టి
నాము గోరింటాకు!

మరునాటి కది పండె
మందార పూవల్లె!
ఎల్ల వారల కనుల
కెంతొ ముచ్చట గొల్పె!

'చిట్టి' సంగతి ఇంక
చెప్ప నక్కర లేదు!
సంతసంబున కుప్పి
గంతులే వేసింది!!

అంత కొన్నాళ్ళకా
ఆవునకు పుట్టింది
ఎఱ్ఱ మచ్చల తోడ
ఎంతొ చక్కని దూడ!

ఎఱ్ఱ మచ్చలు చూసి
వెఱ్ఱి నా 'చిట్టి' అవి
గోరింట మచ్చలను
కొని ఇలా అడిగింది,

ఎవరు పెట్టారు? మన
అందాల తువ్వాయి
కపుడె గోరింటాకు
ఎవరు పెట్టారమ్మా
ఎవరు పెట్టారు??"

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Swarnapushpalu

* * *